క్లుప్తంగా

నేతాజీ సేవా సమితి సేవలు అభినందనీయం

చీరాల అర్బన్: నేతాజీ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఒన్‌టౌన్ సీఐ వీ మల్లికార్జునరావు అన్నారు. శనివారం నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక చిన్నరథం సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేరాలలోని చిన్నరథం సెంటర్‌లో ఉన్న జైహింద్ నినాద రూపశిల్పి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు, రిక్షా కార్మికులకు ఉచిత అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవిని భానుచంద్రమూర్తి, సత్యనారాయణ, హరిహరరావు, నాగేశ్వరరావు, అన్నంరాజు సుబ్బారావు, నరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని


అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శుభకృత్ నామ సంవత్సరం. ఉత్తరాయణం మాఘ మాసం శ్రవణం నక్షత్రం చతర్థశి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని శింగరకొండ దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి


ఎంపీ కృష్ణయ్యకు వినతిపత్రం అందిస్తున్న ప్రభాకర్

చీరాల అర్బన్: విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను కలిసి ఆయన ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు (పంచవృత్తులు) 18 లక్షల మంది వివిధ వృత్తులలో జీవనం సాగిస్తున్నారన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ



అద్దంకి రూరల్: మండలంలోని పుట్టావారిపాలెం జంక్షన్ వద్ద గ్రామ సర్పంచ్ నన్నెబోయిన గురుయాదవ్ శివరాత్రి సందర్భంగా జంక్షన్ మీదుగా శ్రీశైలం, కోటప్పకొండ వెళ్లే భక్తులకు పులిహోరా, దద్దోజనం, మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


మణికేశ్వరం శివాలయంలో పూజలు చేస్తున్న గరటయ్య దంపతులు


స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువెళ్తున్న కృష్ణచైతన్య, మున్సిపల్ చైర్మన్ ఎస్తేరమ్మ దంపతులు


ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల శివలింగం

బ్రహ్మ మురారి సురార్చిత లింగం

● శివ నామస్మరణతో హోరెత్తిన శివాలయాలు ● ఘనంగా మహాశివరాత్రి

అద్దంకి/బల్లికురవ/మేదరమెట్ల/జే.పంగులూరు/అద్దంకి రూరల్: హరహర మహాదేవ శంభోశంకర అంటూ శైవాలయాలు మార్మోగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం అద్దంకి పట్టణం, మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలోని గంగా పార్వతి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం, బొమ్మనంపాడు, చెర్వుకొమ్ముపాలెం, కలవకూరు, పేరాయిపాలెం, ధేనువుకొండ, మణికేశ్వరం అద్దంకి పట్టణంలోని కమలేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి, రామలింగేశ్వరస్వామి, ధన్వంతరీ దత్తపాదుకా క్షేత్రం, శివాలయాల్లో శివునికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు చేపట్టారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో 20 అడుగుల శివలింగాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మణికేశ్వరం గంగాభవాని, భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బీసీహెచ్ గరటయ్య దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యిద్దా విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వాణాధికారి బీహెచ్ కృష్ణారెడ్డి భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేపట్టారు. అద్దంకి పట్టణంలోని పాత శివాలయంలోని స్వామి, అమ్మవార్లకు బాచిన కృష్ణచైతన్యతో కలిసి నగర పంచాయతీ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ దంపతులు గ్రామోత్సవం చేపట్టి పట్టు వస్త్రాలు అందజేశారు.

■ బల్లికురవ మండలంలోని గుంటుపల్లి, అంబడిపూడి, వైదన, కొమ్మినేనివారిపాలెం, కొప్పరపాడు, సూరేపల్లి, ముక్తేశ్వరం, చెన్నుపల్లి, కొండాయపాలెం, నక్కబొక్కల పాడు, కొణిదెన, వేమవరం గ్రామాల్లోని శివాలయాల్లో శివుని అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు,. గుంటుపల్లి గ్రామంలోని అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో అన్నాభిషేకం చేపట్టారు. కొణిదెన బ్రహ్మగుండం వద్ద స్వయంభుగా వెలిసిన నాగలింగేశ్వరుడికి అభిషేకాలతో పాటు శివపార్వతుల కల్యాణం చేశారు. మేదరమెట్ల మండల వ్యాప్తంగా శైవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

విద్యుత్ దీపాలంకరణలో ఆలయాలు..

చీరాల అర్బన్/వేటపాలెం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం చీరాల పట్టణ, పరిసర ప్రాంతాలలోని శైవక్షేత్రాలు శివనామ స్మరణలతో మార్మోగాయి. తెల్లవారుఝాము నుంచే భక్తులు శైవ క్షేత్రాలకు వచ్చి శివయ్య దర్శనం కోసం బారులు తీరారు. పట్టణంలోని చీరాల, పేరాల, ఈపూరుపాలెం, జాంధ్రపేట, తోటవారిపాలెం, కొత్తపేటలోని పలు శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలకంఠునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పేరాలలోని పునుగు రామలింగేశ్వరస్వామి దేవాలయం భక్తులతో నిండింది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ మేనేజర్ శివనాగదాసు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలానే చీరాల ఆర్టీసీ డిపో నుంచి శైవ క్షేత్రాలు అయిన కోటప్పకొండకు 40 బస్సులు, శ్రీశైలం, సోపిరాల ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ జె.శ్యామల తెలిపారు.

■ వేటపాలెం వీధుల్లో మహా శివరాత్రి పరదినాన్ని పురస్కరించుకొని గంగిరెద్దుల ప్రదర్శనలు శనివారం చూపరులను అబ్బురపరిచాయి. తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన గంగిరెద్దుల యజమానులు వాటిని వీధివీధిన తిప్పుతూ ప్రదర్శనలు చేశారు.



కారంచేడు హరేరామ ఆశ్రమంలో..


బల్లికురవ: బ్రహ్మగుండం వద్ద శివపార్వతుల కల్యాణం


మార్టూరు దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శివలింగం


చినగంజాం: అలంకరణలో రామకోటేశ్వర స్వామి


వేటపాలెం: అలంకరణలో శివలింగం


గన్నవరంలో విశేష అలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి


పేరాల శివాలయంలో ప్రత్యేక అలంకరణలో రామలింగేశ్వరస్వామి


వేటపాలెం: గంగిరెద్దుతో విన్యాసాలు


చెరుకూరులో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


అద్దంకి నగరేశ్వరస్వామి శివాలయంలో శివుడు

భారీ విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు..

చినగంజాం/పర్చూరు/మార్టూరు/చినగంజాం/కారంచేడు/యద్దనపూడి: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిచుకొని పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. చినగంజాం పంచాయతీలోని సోపిరాల గ్రామ పరిధి రామకోటేశ్వర స్వామి ఆలయం, కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని మూలగాని వారి పాలెం గ్రామంలో బాలకోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పండుగను ఘనంగా నిర్వహించారు. శనివారం వేకువజామున లింగోద్భవ కాలంలో భక్తులు స్వామి వార్లను దర్శించి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బాలకోటేశ్వర స్వామి ఆలయంలో గాలి ఆదిరెడ్డి దంపతులు భక్తులకు అందించేందుకు 50 వేల లడ్లును సమకూర్చారు. ప్రభల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలను సినీ,టీవీ జూనియర్ ఆర్టిస్టులచే ఏర్పాటు చేశారు. పలు డాన్స్ కార్యక్రమాలు, హాస్యవల్లరి కార్యక్రమాలను నిర్వహించారు. చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ ఎస్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో రెండు దేవాలయాల ప్రాంగణంలో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. తిరునాళ్లలో చీరాల డీఎస్పీ పీ శ్రీకాంత్, ఇంకొల్లు సీఐ వీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సై కట్టా అనూక్ రెండు దేవాలయాలు వద్ద, చినగంజాం గ్రామ వీధుల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బాలకోటేశ్వర స్వామి ఆలయాన్ని జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డిలు సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

■ యద్దనపూడి మండలంలోని పూనూరు త్రిపురాంతకస్వామి, పోలూరు చెన్నమల్లికార్జున స్వామి, యద్దనపూడి రామలింగేశ్వరస్వామి, గన్నవరం కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో ఆలయ అర్చకులు రాజ్‌కుమార్ శర్మ, లలిత్ ప్రసాద్, తుర్లపాటి నాగభూషణం, కాశీ విశ్వేశ్వర శర్మలు విశేషపూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మార్టూరు, గన్నవరం దండుదారి వద్ద వేంచేసి ఉన్న గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు మంగళగిరి కమలాచారి, దండా వీరాంజనేయులు బ్రదర్స్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

■ పర్చూరు మండల పరిధిలోని చెరుకూరు అగస్త్యేశ్వరస్వామి వారి దేవాలయం, వీరన్నపాలెం శనీశ్వరాలయం, ఉప్పుటూరు, పర్చూరు శివాలయాల్లోను ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజాము నుంచి భక్తుల సందడి నెలకొంది. ఉమా మహేశ్వరస్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్త పుల్లెల శ్రీదర్, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

■ మండల కేంద్రం కారంచేడు పెద్ద బజారులో కొలువైన గంగాభమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయంలో దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి దర్శి జ్యోతికుమారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సౌజన్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ ఇంకొల్లు శివాలయంలో వాసవీ క్లబ్ వారిచే భక్తులకు శనివారం ప్రసాద వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షుడు చిన్ని పూర్ణారావు, కార్యదర్శి దోగిపర్తి బదరీనారాయణ, బైసాని నరసింహం శెట్టి, దోగిపర్తి అయ్యప్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

■ మార్టూరు మండలంలోని శివాలయాలు వేకువ జాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. మార్టూరు జాతీయ రహదారి పక్కన గల దుర్గామల్లేశ్వర స్వామి ఆలయం, బొడ్డురాయి సమీపంలోని ఘటేశ్వర స్వామి ఆలయాలతో పాటు వలపర్ల, ద్రోణాదుల, నాగరాజు పల్లి తదితర గ్రామాలలోని శివాలయాల్లో భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూనురులో పూజలు చేస్తున్న ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్ర దంపతులు, ఈవో జ్యోతి


చినగంజాం: బాలకోటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చినగంజాంలో పూజలు చేస్తున్న భక్తులు


యద్దనపూడి: దండు దారి వద్ద వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణం

లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలి

అద్దంకి: జగనన్న కాలనీల్లో పట్టాలు పొంది ఇల్లు మంజూరైన లబ్ధిదారులు బేస్‌మెంట్ వేయకుంటే పట్టాలు రద్దు చేసే అవకాశం ఉందని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని కొంగపాడు సమీపంలోని జగనన్న కాలనీ లే అవుట్‌ను సందర్శించారు. ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ లే అవుట్‌లో మరో 55 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వేయాల్సి ఉందన్నారు. వారూ త్వరితగతిన బేస్‌మెంట్ వేసుకుని ఇల్లు నిర్మించుకోవాలని చెప్పారు. మండలంలోని మణికేశ్వరంలోని మల్లీశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పీ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి


కొప్పరపాడులో మాట్లాడుతున్న తహసీల్దార్

బల్లికురవ: ప్రభుత్వం నవరత్నాల్లో జగనన్న కాలనీలు, సొంత స్థలాలకు మంజూరు చేసిన పక్కాగృహాలను మార్చి 22వ తేదీలోపు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని తహసీల్దార్ పీ. సీతారత్నం, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. శనివారం కొప్పరపాడు, గ్రామంలోని జగనన్న కాలనీలోని అవుట్‌లను పరిశీలించారు. 12 గృహాలు మంజూరుకాగా 9 నిర్మాణాలు జరుగుతున్నాయని 3 నిర్మాణ పనులు చేపట్టలేదని ఆ శాఖ ఏఈ దుర్గారమేష్ తెలిపారు. తక్షణమే ఆ ముగ్గురు కూడా నిర్మాణ పనులు చేపట్టాలని అవగాహన పట్టాలన్నారు. పరిశీలనలో గ్రామ పంచాయతీ సెక్రటరీ కేవీ అనిల్ కుమార్, వీఆర్వో వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

అద్దంకి: సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో శనివారం అద్దంకి ఎస్ఈబీ సిబ్బంది దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ధూళిపాళ్ల భార్గవ్ నుంచి 34 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అద్దంకి ఎస్ఈబీ ఎస్సై కె. శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల ఎస్సై రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఈబీ సిబ్బంది

ఎడ్ల పందేలతో గ్రామీణ ప్రాంతాలకు శోభ


పోలురాధా ఎడ్ల పోటీలు ప్రారంభిస్తున్న వెంకటేష్

చీరాల: గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల పోటీలను నిర్వహించడంతో గ్రామాలకు నూతన శోభ సంతరించుకోవడంతో పాటుగా పశుపోషకుల మధ్య స్నేహబంధాలు మెరుగుపడుతాయని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని శనివారం మండలంలోని ఈపురుపాలెం పంచాయతీలోని బోయినవారిపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత భోగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంతో పాటు పోలురాధా ఎడ్ల పందేలు నిర్వహించారు. పోటీలకు బాపట్ల జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ఎడ్ల జతలు పాల్గొన్నాయి. పోటీలను ప్రారంభించిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయలకు గ్రామాలు నెలవని, పల్లెల్లో ఎడ్ల పోటీలను నిర్వహించడంతో పండుగ వాతావరణంతో నూతన శోభ సంతరించుకుందన్నారు. పోటీల్లో ప్రతిభచూపిన ఎద్దుల యాజమానులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బోయిన వెంకన్న, బాపిరాజు, శ్రీను, కృష్ణ, బాలాజీ, చార్లెస్, గోపి తదితరులు ఉన్నారు.